క్లుప్తంగా

పొంచి ఉన్న ప్రమాదం



ప్రమాదకరంగా ఉన్న పెద్ద కాలువ వంతెన

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామ శివారులో మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి పెద్ద కాలువపై వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. పెద్ద కాలువ రహదారి నుంచి లోతులో ఉండి నిరంతరం నీరు ఉంటుంది. ఈ నేపథ్యంలో వంతెనకు రెండు పక్కల గోడలు లేదు. వాహనాలు అదుపు తప్పితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రాత్రి సమయాల్లో చీకట్లో ప్రమాదాలకు మరింత ఆస్కారముంది. ఆర్అండ్‌బీ అధికారులు వంతెనకు రెండు పక్కల రక్షణ గోడలు తక్షణమే నిర్మించాలని వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

బూర్గంపాడు: సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని చిన్నారులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత అన్నారు. సారపాకలోని ఆచార్య స్కూల్‌లో పవన్ డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపును ఆమె ప్రారంభించి మాట్లాడారు. వేసవి సెలవుల్లో చిన్నారులు తమ అభిరుచులకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు శిక్షణ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐటీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, గొనెల నాని, కొనకంచి శ్రీనివాస్, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, బెజ్జంకి కనకాచారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్యుడికి సన్మానం

దమ్మపేట: దమ్మపేట గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు బ్రహ్మశ్రీ కామవరపు విజయమారుతి శర్మకు దమ్మపేట గ్రామ పెద్దలు, నాయకులు సన్మానం చేశారు. ఇటీవలే తేజస్వీ జ్యోతిష్య వాస్తు పరిశోధన కేంద్రం వారి ఆధ్వర్యంలో విజయమారుతిశర్మకు స్మార్త విద్యాభూషణ అను బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట గ్రామంలో సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో మారుతిశర్మకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని శర్మను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు దారా యుగంధర్, దారా మల్లికార్జునరావు, కొయ్యల అచ్యుతరావు, గారపాటి సూర్యనారాయణ, యార్లగడ్డ బాబు, పసుమర్తి రామభద్రం, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

అశ్వారావుపేటరూరల్: సీపీఐ ఆధ్వర్యంలో తల పెట్టిన ప్రజా పోరు యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ.. బీజేపీకి హటావ్, దేశ్‌కో బచావో నినాదంతో ఈ నెల 14వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు ప్రజా పోరు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా పోరు యాత్రను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. అలాగే అశ్వారావుపేట మండలం కన్నాయిగూడెం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 152లోగల భూములకు తక్షణమే జాయింట్ సర్వే చేసి, కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.రఫీ, తిర్నాటి సత్యనారాయణ, మున్న పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అశ్వారావుపేటరూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేద పండితులు, ఆలయ అర్చకులు చల్లపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలతోపాటు గరిక పూజ, 108 ఉండ్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వేద పండితులు భరద్వాజ్ ఆధ్వర్యంలో శీమకుర్తి జితేంద్ర దంపతులతో లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు బాలేపల్లి నాగరాజు, కర్పూరం సత్యనారాయణ, సానబోయిన సత్యనారాయణ, నాగబాబు, పచ్చా సత్యనారాయణ పాల్గొన్నారు.

శరవేగంగా రోడ్డు నిర్మాణం

- 9.2 కిలోమీటర్ల మేర పూర్తి
- వేగం పుంజుకున్న విస్తరణ పనులు
- అటవీశాఖ అనుమతులిస్తే మిగతాదీ పూర్తి



సగం వరకు నిర్మాణం పూర్తయిన ఎల్ఎల్ బీటీ రహదారి..

దుమ్ముగూడెం: గిరిజన గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎల్ ఎల్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటంతో ఆదివాసీ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీనగరం నుంచి లక్ష్మీపురం వరకు సుమారు 20 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 21.64 కోట్ల నిధులు కేటాయించారు. ములకపాడు నుంచి లక్ష్మీపురం వరకు ఆర్అండ్‌బీ శాఖ అధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టగా ప్రస్తుతం ములకపాడు నుంచి ఆర్లగూడెం వరకు 9.2 కిలోమీటర్ల వరకు రహదారి నిర్మాణం పూర్తైంది. 9.2 కిలోమీటర్ల నుంచి సుమారు 3 కిలోమీటర్ల మేర రిజర్వ్ ఫారెస్ట్‌లో రోడ్డు నిర్మాణం ఉండటంతో కాంట్రాక్టర్ అక్కడ పనులు నిలిపివేసి 12 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టాడు. గతంలో ములకపాడు నుంచి ఆర్లగూడెం వరకు రహదారి మెత్తం గోతుల మయంగా మారి వర్షాకాలంలో గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఆ రహదారిలో ప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు ఆందోళన చెందేవారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద నిధులు మంజూరు కావడంతో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం పనులను చేపట్టారు. తెలంగాణలోని కొన్ని గ్రామలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని పలు ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. 7మీటర్ల వెడల్పుతో నిర్మాణం చేపట్టిన ఈ రహదారి వల్ల ఇప్పటికే గిరిజన గ్రామాల్లో వాహనాల సందడి బాగా పెరిగింది. ఎల్ఎల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా 4 కల్వర్టులు, సుమారు 45 పైప్ కల్వర్టులను నిర్మించనున్నారు. ఘాటీ మార్గంలో ప్రయాణంలో గమ్యస్థానాలను చేరుకోవడానికి చేయాల్సిన ప్రతి ఒక్కరూ ఈ రహ దారి పైనే ప్రయాణించాల్సి ఉండటంతో ఈ రహదారిపై ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

వేసవికి పూర్తి..?

ఎల్ఎల్ రోడ్డు నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను శరవేగంగా చేపట్టడంతో ఈ ఏడాది ఎండాకాలం పూర్తయ్యేనాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావొచ్చనే అంచనాలు నెలకొన్నాయి. రోడ్డు నిర్మాణ పనులు సగం పూర్తి కావడంతో మిగతా పనులను సైతం సంబంధిత కాంట్రాక్టర్ ప్రారంభించడంతో పనులు త్వరలోనే పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ 20 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో కేవలం ఆర్లగూడెం గ్రామం చివరి నుంచి లచ్చిగూడెం గ్రామం మొదలు వరకు రిజర్వ్ ఫారెస్ట్ ఉండటంతో అటవీశాఖ అనుమతుల కోసం పనులను నిలిపివేశారు. లచ్చిగూడెం నుండి లక్ష్మీపురం వరకు రోడ్డు వెడల్పు పనులను వేగంగా చేపట్టారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే గిరిజన గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయి.

గిరిజనుల బాధలు తీరినట్టే..



ఎల్ఎల్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగడం సంతోషకరం. గతంలో ఈ రహదారి గోతులమయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. రహదారి నిర్మాణం పూర్తయితే గిరిజన గ్రామాల ప్రజల బాధలు తీరినట్టే. దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఎక్కువగా ఈ రహదారిని ఉపయోగించుకుంటున్నారు. దీంతో సందడిగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

– ఇర్పు వంటి, లచ్చిగూడెం ఉపసర్పంచ్

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి



ఎల్ఎల్ రోడ్డు నిర్మాణ పనులు విశాలంగా శరవేగంగా జరుగుతుండటంతో ఈ రహదారిపై యువత తమ ద్విచక్ర వాహనాలపై అధిక స్పీడ్‌తో ప్రయాణిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ రహదారి నిర్మాణంలో అధికారులు గ్రామాల దగ్గరలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేస్తే కొంతలో కొంత ప్రమాదాలను నివారించవచ్చు.

– కారం పుల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: రంజాన్ పవిత్రమాసం సందర్భంగా ముస్లిం సోదరులకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గల దమ్మపేట మసీదులో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు తన చేతుల మీదుగా విందును వడ్డించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఎస్సై శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని లచ్చాపురం గ్రామానికి చెందిన సంగా దుర్గయ్య కేన్సర్‌తో బాధపడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే.. బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండల పరిధిలోని పలు శుభకార్యాల్లో పాల్గొని, ఆశీర్వచనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీను, సర్పంచ్ రాజు, అంకత మహేశ్వరరావు, ఉపసర్పంచ్ రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ..

అశ్వారావుపేట మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేను ఆయన నివాసం తాటిసుబ్బన్నగూడెంలో గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.10 వేలను విరాళంగా అందజేశారు.

సమ్మెకు సహకరించాలి



సమ్మె పోస్టర్‌ను గోడకు అంటిస్తున్న జేఏసీ నాయకులు

అశ్వారావుపేటరూరల్: తమ న్యాయమైన హక్కులు, డిమాండ్‌ల సాధన కోసం చేపట్టే సమ్మెకు విద్యుత్ వినియోగదారులతోపాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని సబ్ డివిజన్ జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ.. నాలుగేళ్లకు ఒకసారి రావాల్సిన వేతన సవరణ రాకపోవడంపై గడిచిన ఏడాదిగా ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థ యజమాన్యానికి పీఆర్సీ ఇవ్వాలని రాష్ట్ర జేఏసీ నాయకులు కోరుతున్న పట్టించుకోవడం లేదన్నారు. దాంతో వేతన సవరణ సాధించేందుకు ఈ నెల 17వ తేదీ నుంచి విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమైనట్లు తెలిపారు. అనంతరం సమ్మెకు సంబంధించిన ప్రచార పోస్టర్లను స్థానిక సబ్ డివిజన్, సబ్ స్టేషన్ వద్ద అంటించారు. ఈ జేఏసీ బాధ్యులు సీహెచ్ మోహన్‌రావు, రతన్‌జీ, రామకృష్ణ, ఘంటా వెంకటేశ్వరరావు, ప్రసాద్, రాంకుమార్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

రోడ్డుపైకి పైప్‌వాల్వ్



మణుగూరు మండలంలోని రామానుజవరం పగిడేరు ప్రధాన రహదారిలో రోడ్లపైకి మిషన్ భగీరథ పైపులైన్ వాల్వ్‌లు వచ్చాయి. వాటికి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రయాణికులకు కొంత ఇబ్బందికరంగా ఉంటున్నాయి. భవిష్యత్‌లో రోడ్డు విస్తరణ చేయాల్సి వస్తే అవి రోడ్డు మధ్యలోకి వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా రోడ్డుకు దూరంగా పైపులైన్ వాల్వ్ ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. – మణుగూరుటౌన్

ప్రశ్నించాల్సిన అధికారి: బ్రహ్మదేవ్, మిషన్ భగీరథ డీఈ, మణుగూరు
ఫోన్ నంబర్: 9100120989

ప్రభాస్ అభిమానుల సమావేశం

మణుగూరురూరల్: మణుగూరులో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాలాద్రి ఆధ్వర్యంలో ఆదివారం ప్రభాస్ అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హీరో యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ మేనేజర్ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మేనేజర్ రామకృష్ణను ప్రభాస్ అభిమానులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవీన్‌బాబు, ప్రభాస్ అభిమానులు షాబీర్, భాస్కర్, జగదీష్, నరేష్, సతీష్, కృష్ణ, మోహన్‌రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్‌కు స్పందన

బూర్గంపాడు: సారపాక బ్రిలియంట్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన మోడల్ ఎంసెట్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదివిన 83 మంది విద్యార్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ మోడల్ టెస్ట్‌కు బైపీసీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారని, ఈ నెల 12వ తేదీన ఫలితాలను విడుదల చేస్తామని అన్నారు. మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ అందిస్తామని తెలిపారు.

కుట్టు మిషన్ల పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో అమ్మ చారిటీస్, జేకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్ గ్రీన్ వైజాగ్ వారి సహకారంతో మహిళకు భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.రవికుమారి, దాసరి శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

మణుగూరురూరల్: పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు జన్మదినం సందర్భంగా సీటైప్ ప్రాంతంలోని బాలవెలుగు ప్రత్యేక పాఠశాలలోని విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో దళిత బంధు లబ్ధిదారుల సహకారంతో ఆదివారం అన్నదానం నిర్వహించారు. తొలుత విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం ఆవరణలోని ఆలయ సేవా సమితి కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా బండారు కృష్ణయ్య, కోశాధికారిగా ఇల్లందుల వెంకటేశ్వర్లు ఎన్నికైన్నారు. యశోద రామచంద్రరావు, డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, కంభంపాటి సురేష్, దేవిప్రసాద్, వెంకటనాగభూషణం వినోద్‌కుమార్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రూపావతి, సరోజిని, విమల, పుష్ప పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను ఆదరించొద్దు



వలస గొత్తికోయలకు వంట పాత్రలు, లైట్లు అందిస్తున్న పోలీసులు

అశ్వారావుపేటరూరల్: పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారంతా ప్రశాంత జీవనాన్ని గడపాలని అశ్వారావుపేట సీఐ బొమ్మెర బాలకృష్ణ, ఎస్సై రాజేశ్ కుమార్ అన్నారు. మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలోని జిల్లేరుపాక, రేగడిగుంపు గ్రామాలను ఆదివారం స్థానిక పోలీసులు ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గుంపుల్లో నివాసం ఉంటున్న గొత్తికోయల ఆధార్, రేషన్, గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డులను క్షుణంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్, ఒర్సిస్సా నుంచి వలస వచ్చిన వారంతా అపరిచిత వ్యక్తులు, అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇచ్చి ఇబ్బందులు పడొద్దన్నారు. అనంతరం ఆయా గూడేల్లో గల 56 కుటుంబాలకు వంట పాత్రలు, సోలార్ దీపాలను ఉచితంగా పంపిణీ చేశారు.

‘రేగా’ జన్మదిన వేడుకలు



మణుగూరురూరల్: కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరుటౌన్: రక్తదానం చేసిన యువకుడికి జ్యూస్ అందజేస్తున్న ఎస్సై పురుషోత్తం

మణుగూరుటౌన్: తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు జన్మదిన వేడుకలు ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పూలమార్కెట్ సెంటర్‌లో బీఆర్ఎస్ విద్యార్థి, యువజన, ఓబీకాంట్రాక్టు కార్మికుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కేక్ కట్ చేశారు. యువత రేగా అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి పండ్లు జ్యూస్‌ను అందజేశారు. అదే విధంగా మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 100 పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బొల్లిశెట్టి నవీన్ బాబు, నర్సింహారావు, అప్పారావు, ముత్యంబాబు, కీసర శ్రీనివాసరెడ్డి, యువజ, విద్యార్థి విభాగాల నాయకులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం కరకగూడెం మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ఉన్న వారి గృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం విప్ రేగా కాంతారావుతో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు.

బూర్గంపాడు: ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బూర్గంపాడులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం బూర్గంపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, యువజన విభాగం మండల అధ్యక్షులు గొనెల నాని, చలకోటి పూర్ణచంద్రరావు, వలదాసు సాలయ్య, మందా ప్రసాద్, కేసుపాక రమేష్, కొనకంచి శ్రీనివాస్, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, బెజ్జంకి కనకాచారి, భూక్యా శ్రీనివాస్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, కోట జయరాజ్, బర్ల సత్యనారాయణ, పంగి సురేష్, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వృద్ధులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ జయ, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్ రావు, చిలకా వెంకటరామయ్య, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, గాదె వెంకటేశ్వరరావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ఎస్‌కె.నయీం, పున్నారావు, హుస్సేన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని అమెర్ద గ్రామ పంచాయతీలోని అమెర్ద కాలనీ గ్రామానికి చెందిన నిరుపేద కొమ్ము లక్ష్మయ్యకు 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలను బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ నాయకుడు నజీర్‌షాను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నేలపట్ల సత్యనారాయణరెడ్డి, ఇరుగు నర్సయ్య, నాగరాజు, మోదుగు వంశి, కళ్యాణ్, కార్తిక్, రంజిత్, పండు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకల్ని ఆదివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక రేగా అభిమానులు, పార్టీ కార్యకర్తలంతా కలిసి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రక్త చేశారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు, రోగులకు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నారం రాజశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు, నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, సంకా ప్రసాద్, గొడవర్తి వెంకటేశ్వరరావు, మోటూరి మోహన్ పాల్గొన్నారు.

పునరుత్థానుడైన క్రీస్తు

ప్రభువైన ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని పురస్కరించుకుని ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే క్రైస్తవ మందిరాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు చెబుతూ పండుగ వాతావరణంలో గడిపారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈస్టర్ ర్యాలీ నిర్వహించి క్రీస్తు సువార్త ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్లు మాట్లాడుతూ.. లోకంలోని పాపుల కోసం సిలువపై బలియాగమైన ఏసుక్రీస్తు.. మూడో రోజు తిరిగి లేచాడని, మరణమును జయించిన ఏకైక వ్యక్తిగా నిలిచాడని తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: ఈస్టర్ డే సందేశాన్ని ఇస్తున్న పాస్టర్, ప్రార్థనలో విశ్వాసులు



మణుగూరుటౌన్: చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భక్తులు



మణుగూరుటౌన్: మణుగూరు పట్టణంలో ఈస్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



భద్రాచలంటౌన్: సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



బూర్గంపాడు: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దైవజనులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416